


# ఇంటర్వ్యూ ప్రివ్యూ

వేటూరి సుందరరామమూర్తి

బెజవాడ—గుంటూరు రోడ్డుమీద తుపాకి గుండులా దూసుకుపోతోంది మోటార్ బైక్. పరిసరం ప్రశాంతంగా ఉంది. చల్లగాలి సుఖంలాఉంది. రాత్రి తొమ్మిదింటికి బెజవాడలో షాపింగ్ పూర్తి చేసుకుని రాజారావు శరవేగంతో గుంటూరు వస్తున్నాడు. మర్నాడు ఉదయం పోలీసు ఉద్యోగానికి అతనికి ఇంటర్వ్యూ.

రాజారావు షికారీలో ఆరితేరాడు. గుండెబలం కండబలం గలవాడు. వాడి చూపు, వేడి రక్తంగల ఘటం. ముక్త్యాల ప్రాంతం పట్టపగల్లో గండుపులుల్ని మట్టుపెట్టి మటుమాయం చేసినదిట్ట.

అలా శరంలా దూసుకుపోతున్న రాజారావుకు గభిక్కున ఏదో గగ్గోలు వినిపించింది. చుట్టుపట్ల కలయచూశాడు. బైక్ జరిగదు తూనీ ఉంది. మార్గం నిర్మానుష్యంగా ఉంది. ఏమీ కనుపించలేదు.

ఈగురుగాలులు చెవిలో విసిరి కొడుతున్నాయి. ఆ ఒంటరితనం అతన్ని భయపెట్టబోయి తెల్లబోయిందా అన్నట్లు మసక వెన్నెల అంతటా ఆకట్టుకుంది. రోడ్డుమీద తనముందు అరఫర్లాంగు దూరంలో ఒక కారు అమితవేగంగా పోతోంది.


ఈసారి మళ్ళీ అలికిడి వినిపించింది. భయంకరమైన అరపేదో వికారంగా వినిపించింది. అది తన ముందున్న కారులోంచే వస్తున్నట్లు అనిపించింది. పసిగట్టిన రాజారావు లాగు జేబులో తుపాకి తడివి చూసుకున్నాడు. ఆ గగ్గోలు ఏదో స్త్రీ కంఠం. స్త్రీ ఆర్తనాదం. రాజారావుకు ఉద్వేగం ఎక్కువైంది. దాంతో వేగం హెచ్చించాడు.

క్షణం వితర్కించి 'అవును. బహుశా ఆ కారులో ఎవరో దుండగులు స్త్రీని అపహరించి బలాత్కారం చేస్తున్నారు.' అనుకున్నాడు రావు. అరుపు మళ్ళీ విస్పష్టంగా వినిపించింది. రెచ్చిపోయి వేగం హెచ్చించేడు రావు. ముందు కారు మరింత వేగంగా దూసుకుపోతోంది. కారును దాటి పోవాలని సైడ్ కోసం హార్న్ చేశాడు. అట్నుంచి వచ్చి రోడ్డు కడ్డంగా ఖణాయిస్తే ఢక్కున్నా గుంజగీడు ఆగిపోవలసిందే...ఇలా ఊహించాడు.

కారు వ్యక్తి సైడ్ ఇవ్వలేదు. రావుకి అనుమానం ధృవపడింది. కారుదాటి దారి కడ్డంవచ్చి ఆ కిరాతకుణ్ణి పట్టేసుకోడం ఎలా? అతని మోటార్ బైక్ రోడ్డుపై ఉక్కిరిబిక్కిరి అయింది.


ఇంతలో మార్గంలో మలుపు వచ్చింది. కారు మలుపు తిరుగుతోంది. ఇదే సమయమని పక్కసందుగా రివ్వున దూసుకుపోయాడు రావు. సరాసరి ముందుకు దౌడాయించి రోడ్డు కడ్డంగా బైక్ నిలబెట్టి కారును ఆపివేశాడు.

కోపంగా, పౌరుషంగా కారుదగ్గరికి వచ్చాడు రావు. కారులోంచి తనాబీలా




# గ్లూకోవిటా

## అధిక శక్తి నిచ్చును




✳ గ్లూకోవిటా పెద్దవారికి కూడా కావలెను !

మీరు పనిలోనైనా ఆటయందైనా అతి చురుకుగానున్నప్పుడు మీ శరీరానికి కావలసినట్టి నెత్తురు చక్కెరలను అది సమకూర్చును. ఎదిగే పిల్లలకు దివ్యమైనది. రోజు భుజించే ఆహారమునకు అదనపు అనుబంధము. మీరు బాగా ఆరోగ్యంగా వుండాలంటే ప్రతీరోజూ గ్లూకోవిటా సేవించండి.

గ్లూకోవిటాను, టీ, కాఫీ, పాలు, చల్లని పానీయములో వేసి సేవించండి. ఒక కప్పు లేక గ్లాసుకు ఒకటి నుంచి మూడు టీ చెంచాలవరకు వేసి కలపండి. సులభంగా కరగిపోవును.

**గ్లూకోవిటా**
అధికశక్తి కోసం

**కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,**

భారత దేశమునకు ఏజెంట్లు : స్పెన్సర్ అండ్ కొ. లిమిటెడ్.,


# ఇంటరువ్యూ

## ప్రవహ్యా

వైటకొచ్చినవ్యక్తి యుద్ధవీరుడిలా వుప్పించి ముందుకు దూకాడు. జబ్బకొద్దీ ఛనాయించి దెబ్బతీశాడు. మూడుగజాల దూరంలో పడ్డాడు రావ్. దిమ్మతిరిగిపోయి కనిబుసలు కొట్టింది అతనికి. తమాయించుకుని చివాలున లేచి బలంకొద్దీ గింగిరాలు తిరిగేటట్లు గూబ గుంయ్యమనిపించాడు కారు వ్యక్తికి.

కారులో గోల ఇంకా జరుగుతూనే వుంది. బాహాబాహీగా ఇక లాభంలేదని రావు కారునడిపి మోకాలు కీలుమీద తుపాకి గురిపెట్టి ప్రయోగించాడు. ఎండిన గుండుతగిలిన ఆకాశసౌధంలా, చిన్న 'క్లూ'తో-కథలో పెర్గిన 'సస్పెన్సు'లా దభాల్న కూలిపోయాడు దుండగీడు.

రాజారావు కాలునిలదొక్కుకుని – అదుర్దాగా కారుదగ్గరికివెళ్ళి చూశాడు. మసక చీకట్లో అలికిడేం కనిపించలేదు. అక్రితం క్షణంవరకు వినిపించిన అల్లరీ, ఆర్తనాదం ఆగిపోయాయి. కారులో మరివ్వరూ వ్యక్తులున్నట్లు కనిపించలేదు. ధైర్యంచేసి తలుపు తీసి చూశాడు. రెండు పెట్టెలుమాత్రం వున్నాయి. మనుష్యులు ... తను అనుకున్న స్త్రీ...ఎవరూ లేరు. అదుర్దా ఎక్కువైపోయింది. అయోమయమైపోయింది.

ఇంతలో...'ఆలిండియా రేడియో... మీరింతవరకు 'కారులో హత్య' డిటెక్టివ్ నాటిక విన్నారు. ఇందులో పాల్గొన్నవారు...'

నిర్ఘాంతపోయాడు రావు. నిర్విణ్ణుడై సంభ్రమించిపోయాడు. అప్రయత్నంగా కొరుక్కున్న నాలిక మంటపుట్టనేలేదు. బుద్ధి ఘట్టికొట్టి చిత్తయిపోయా ననుకున్న రాజారావు — చేసినపనికి బాధతో భయపడిపోయాడు. తానో పెద్దకొండతవ్వి పట్టిన ఎలుకలా ఎదర తుప్పలోపడి కనిపించాడు దెబ్బతిన్న మనిషి!

ఆక్షణంలో ఏమిటో, ఎలాగో, ఏం చేయాలో రావుకు తోచలేదు.

హఠాత్తుగా ఆతికమకలో రేచులాఒకటిక్ కారువచ్చి ఆగింది. అందులోంచి గబగబా

పోలీసుపటాలం ఒకటి దిగి చుట్టూవచ్చి కమ్ముకున్నారు.

రావు వణికిపోయాడు. పోలీసులుకొందరు కారంతా వెతుకుతున్నారు. రావుని డబాయించి 'ఎవరు నువ్వు? ఏమిటిది? ఎక్కడ ఈ కారులో వచ్చినవ్యక్తి?' అని అడిగాడు పోలీసు అధికారి.

మూల కీలువిరిగి పడివున్న వ్యక్తిని చూపించాడురావు.

చేసిన నేరానికి వెంటనే తగిన ఫలితాన్ని పడతాయనుకున్న రాజారావు - తిరకళ్ళను తనే నమ్మలేక పోయాడు. కుప్పకూలిపడివున్న కారుమనిషిచేతికి తటాలున బేడీలు వేశారు పోలీసులు

'ఇక్కడేం జరిగింది?' పోలీసు అధికారి ప్రశ్నించాడు. జరిగినకథ వివరించాడు రాజారావు.

'ఎక్కడికి వెడుతున్నారీ అర్ధరాత్రి?' మళ్ళీ ప్రశ్నించాడు అధికారి. గుంటూరు ఇంటర్వ్యూ సంగతి చెప్పాడు రావ్.

'రైతో...ముందు స్టేషనుకు నడవండి' అన్నాడు ఇన్‌స్పెక్టరు.

'ఏమిటిది ఇన్‌స్పెక్టర్ ...అంతా అయోమయంగా వుంది' రావ్ ప్రశ్నించాడు.

ఖైదీతో సహా పటాలంతో జీప్‌వాన్ కదిలింది. మోటార్ బైక్ మరో పోలీస్ జవాన్ తెస్తున్నాడు. ఇన్‌స్పెక్టర్ చెప్పాడు: 'ముందు మీరుకూడా స్టేషన్‌కువచ్చి స్టేట్‌మెంటు ఇవ్వాలి. తరువాత మీరువెళ్ళవచ్చు. వీడు మాకళ్ళల్లో కారంకొట్టి ఆర్నెల్లుగా యీ చుట్టుపట్ల చోరీలుచేస్తున్న బడాచోర్ కేడీ...గూండా...సినిమాహాల్లో రెండు వేల రూపాయలు కొట్టేసి, పార్క్ చేసివున్న మునిసిపల్ కమిషనర్ కార్లో ఉడాయించాడని తెలిసి వెంబడించాం. దొంగనోట్లు అమ్మే వేషం వీడివృత్తి.. సింపిల్ రాస్కెల్..


మొత్తానికి భలే చిత్ర సంఘటన మీరు వీణ్ణి పట్టుగోటం—మీకు చాలా థ్యాంక్స్'

అప్రయత్నంగా 'ఏమిటిదంతా ముద్దాయిని పెద్దమనిషినయి 'యాను' అన్నాడు సంభ్రమంతో రావ్.

'మరేం లేదు. రేపు మీరూ పోలీస్ ఉద్యోగానికి ఇంటర్వ్యూకు వెడుతున్నారు కదూ ... ఇది ఇంటర్వ్యూ ప్రీవ్యూ' అని క్షణం ఆగి బిగ్గరగానవ్వి - మీ కీమాట లిలా అర్థంకావటం కష్టం, మరిచిపోవద్దు - నమస్తే...' అని ఠాణాలోకి నడిచాడు ఇన్‌స్పెక్టర్.

మర్నాడు ఇంటర్వ్యూలో యిన్‌స్పెక్టర్ కూడా ఒక పరీక్షకుడే. ఈ మాటలు ఒక కానిస్టేబుల్ రావు చెవిలో ఊదాడు. స్టేట్‌మెంట్ ఇచ్చి బయటికి వస్తుంటె...మరొకడు తెచ్చి మోటార్ బైక్ అందించాడు.

ఈ మాటలువిన్న రాజారావు ఆ మోటార్ బైక్ ఎక్కి జరిగిందానికి జరగబోయేదానికి ఒక్కసారి ఆశ్చర్యంలో మునిగిపోయి గుంటూరు ఇంటర్వ్యూలో పైకి తేలాడు. ★



అతడెవరో ఎవరికీ తెలియదు. కాని 'రాబిన్‌హుడ్' అనేపేరు వినగానే "ఓహో, అతనా?" అని, ఎప్పుడో మరిచిపోయిన ప్రాణ మిత్రుడు జ్ఞాపకంవచ్చినట్లు సంతోష పడతారు. విలువిద్యలో అతన్ని మించినవాడు లేడు. గజదొంగలలో

**వచ్చేవారం**

## కొత్తసీరియల్

# రాబిన్ హుడ్

అతన్ని మించినవాడు లేడు. మంచితనంలోకూడా అతన్నిమించినవాడు లేడు. అందుకే ఇన్నివందల ఏళ్లుగా, తరతరాల జనం అతన్నిగూర్చి రకరకాల కథలు చెప్పుకున్నారు. కవులు అతనిగాథలు పాటలల్లారు. ఎన్ని నవలలో, ఎన్ని నాటకాలో వ్రాశారు. సినిమాలొచ్చాక అతని కథ సినిమాలుతీశారు. టెలివిజన్‌లో ప్రదర్శించారు. అతని తరవాత ఎందరో బందిపోటు దొంగలు, అతనిలాగా అడవుల్లో, కొండల్లో న్యాయశాసనానికి అందకుండా సంచరిస్తూ, 'రాబిన్‌హుడ్' అనేబిరుదు తగిలించుకున్నారు. కాని ఎవరికీ అతనికి వచ్చిన పేరుప్రతిష్ఠలు రాలేదు. అతడు ధనికులను దోచుకుని, దరిద్రులకిచ్చేవాడు. ధూర్తులను శిక్షించి ఆర్తులను రక్షించేవాడు. అతని ధైర్యసాహసాల అద్భుత గాథలు ఈనాటికీ పిల్లలనేమిటి, పెద్దలనీ నోరూరిస్తాయి.

రాబిన్‌హుడ్ కథ వచ్చే వారంనుంచీ ఆంధ్ర వారపత్రిక "బాలసాహితి"లో సీరియల్‌గా, బొమ్మలతో సహా ప్రకటిస్తున్నాము. పిల్లలందరూ వారం వారం ఈకథ చదివి ఆనందిస్తారని ఆశిస్తున్నాము.

## రాజధాని కబురు

"శ్రీ ప్రవీణ్" సెలవులో ఉన్న కారణంచేత గతవారం, ఈవారం "రాజధాని కబుర్లు" శీర్షిక నిలిపివేయవలసి వచ్చినది. ఆయన సెలవునుంచి తిరిగిరాగానే తిరిగి ఈశీర్షిక యథాప్రకారం వెలువడుతుంది.